ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5 తమిళనాడు TAMILNADU


శనివారం 14 డిసెంబరు 2024



తిరువణ్ణామలై క్షేత్రంలో భక్తుల సందడి



అరుణాచలేశ్వర కొండపై మహాదీప శోభ



నేత్రపర్వంగా అర్ధనారీశ్వరుడి ఊరేగింపు

తిరువణ్ణామలైకు కార్తీకశోభ

- అరుణాచలానికి పోటెత్తిన భక్తులు
- శిఖరంపై కార్తీక దీపోత్సవం



ఆలయ ప్రాంగణంలో భరణి దీపం వెలిగిస్తున్న శివాచార్యులు

ప్యారీస్, డిసెంబర్ 12 (ఆంధ్రజ్యోతి): శివపర మాత్ముడు కొలువుదీరిన సుప్రసిద్ధ శైవక్షేత్రమైన తిరువణ్ణామలై కార్తీక శోభతో ప్రకాశిస్తోంది. శుక్ర వారం సాయంత్రం 6 గంటలకు 2,666 అడు గుల ఎత్తైన కొండ శిఖరంపై వెలిగించిన మహాదీ పాన్ని ప్రత్యక్షంగా లక్షలాదిమంది భక్తులు తిలకించిన భక్తులు పరవశించిపోయారు. అన్నా మలైయార్ సమేత ఉన్నామలై అమ్మవార్లకు శివాచార్యులు మహాదీపారాధన చేసిన సమ యంలో హరోంహర, అన్నామలైయార్ తదితర శివ నామస్మరణతో అరుణాచలేశ్వరం మార్మో గింది. తిరువణ్ణామలై కొండపై మహాదీపం వెలి గించడంతో, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇతర శివాల యాల్లో కూడా కార్తీక దీపం వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు తమ ఇళ్లలో దీపాలు వెలిగించారు. ఈ ఆలయంలో ఈ నెల 4వ తేదీ ధ్వజారోహణంతో కార్తీక దీపోత్సవాలను ప్రారం భించారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ప్రత్యేక వాహనంలో అర్ధనారీశ్వరుడు కొలువుదీరగా, అదేసమయం లో కొండ శిఖరంపై మోక్ష దీపం వెలిగించారు.

40 లక్షల మందికి పైగా హాజరు....

కార్తీక దీపోత్సవం సందర్భంగా అరుణాచలేశ్వ రాలయాన్ని, పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు, అరటి తోరణాలు, పూలతో అలంకరిం చారు. అలయ ప్రాంగణంలోని గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసిన శివాచార్యులు శుక్రవారం తెల్లవారు జామున 4 గంటలకు భరణి దీపం వెలిగించారు. పంచభూతాలకు గుర్తుగా 5 దీపాలు వెలిగించిన భరణి దీపాన్ని ఒక్కొక్క సన్నిధికి తీసుకెళ్లి పూజలు చేశారు. అనంతరం వినాయకుడు, సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి, చండికేశ్వరుడు, అన్నామలైయార్, పరాశక్తి, 63 మంది నాయన్మార్ల ప్రతిమలను వివిద పల్లకీల్లో ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. భక్తులు మహాదీపం వెలిగించేందుకు కానుకగా సమర్పించిన 4,500 కిలోల నెయ్యి, 5,500 మీటర్ల నూలు దారంతో తయారు చేసిన వొత్తికి పూజలు చేసి ఆలయ సిబ్బంది ద్వారా కొండ శిఖరంపైకి తరలించారు. సరిగ్గా సాయంత్రం 6 గంటలకు మంగళవాయిద్యాలు వేద మంత్రోచ్చారణ మధ్య శివాచార్యులు మహా దీపం వెలిగించారు. కొప్పెరలో వెలిగించిన మోక్ష దీపం 11 రోజుల పాటు నిర్విరామంగా వెలు గుతుంది. అరుణాచలం చుట్టుప్రక్కల సుమారు 40 కిలోమీటర్ల దూరంవరకు మహాదీపం జ్యోతిని స్పష్టంగా చూడవచ్చు.

పోలీసుల బందోబస్తు...

లక్షలాదిమంది భక్తులు వచ్చిన తిరువణ్ణా మలై రద్దీలో ఎలాంటి అవాంచనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా 4 వేల మంది పోలీ సులతో బందోబస్తు చేపట్టారు. మరోవైపు 20 ప్రత్యేక కమాండో భద్రతాదళ సిబ్బంది, 600 మందికి పైగా అగ్నిమాపక శాఖ సిబ్బంది, 2,020 మంది అటవీ సిబ్బంది కూడా విధుల్లో పాల్గొం టున్నారు. ఇదిలా ఉండగా, దేవాదాయ శాఖ చేపట్టిన ముందు జాగ్రత్త చర్యల మేరకు మహా దీపం వెలిగించిన కొండపైకి వెళ్లేందుకు ముందుగా అనుమతి పొందిన ఆలయ అధికా రులు, సిబ్బందిని మాత్రమే అనుమతించారు.

భక్తులతో కిటకిటలాడిన తిరువణ్ణామలై...

మహాదీపం వెలిగించే అరుదైన ఘట్టాన్ని వీక్షించేందుకు శుక్రవారం తెల్లవారు జాము నుంచి సాయంత్రం వరకు తరలి వెళ్లిన సుమారు 40 లక్షల మంది భక్తులతో అరుణాచలేశ్వర క్షేత్రం కిటకిటలాడింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థలు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తిరువణ్ణా మలైకు 4 రోజుల పాటు ప్రత్యేక బస్సులు నడుపుతుండగా దక్షిణ రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతుంది.





మాధవరం వడపెరుంబాక్కం రహదారిలో వరదలా ప్రవహిస్తున్న వర్షపునీరు

వర్షం ఆగినా..

తగ్గని వరదనీరు

పొంగి ప్రవహిస్తున్న జలాశయాలు

అడయార్ వాగు వాసులకు వరద హెచ్చరిక

నేడు మరో అల్పపీడనం ● 17 నుంచి మళ్లీ భారీ వర్షాలు

చెన్నై, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం మన్నార్‌జలసంధి వద్ద తీరం దాటడం, ఈశాన్య రుతుపవనాలు ఉగ్రరూపం దాల్చ టంతో నగరంలో రెండు రోజుల పాటు భారీ వర్షం కురిసింది. దీంతో తల్లడిల్లిన నగరవాసులు, శుక్ర వారం వరుణదేవుడు కాస్త విశ్రాంతి తీసుకోవడంతో ఊరట చెందారు. వర్షం ఆగినా నగరంలోని పల్లపు ప్రాంతాలు, శివారు ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధం నుండి బయటపడలేదు. ఈ పరిస్థితుల్లో శనివారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ పరిశోధనా సంస్థ దక్షిణ మండల అధికారి బాలచంద్రన్ ప్రకటించారు. ఈ కొత్త అల్పపీ డనం కారణంగా 17, 18 తేదీల్లో కుండపోతగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు. నగ రానికి మంచినీటిని సరఫరా చేసే పూండి, చెంబరం బాక్కం, పుళల్ జలాశయాల్లో నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరటంతో అదనపు జలాలను విడు దల చేస్తున్నారు. దీంతో నగరంలోని అడయార్ వాగు వద్ద వరద పరిస్థితులు ఏర్పడతాయని అధికారులు చెబుతున్నారు. సిరుగళత్తూరు, కావనూరు, కుండ్ర త్తూరు, తిరుముడివాక్కం, వళుదియంబేడు, తీరునీర్ మలై తదితర ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతా లకు తరలిస్తున్నారు. పుళల్ జలాశయం నుండి సెక నుకు 500 ఘనపుటడుగుల చొప్పున జలాలను విడు దల చేస్తున్నారు. పూందమల్లి తహసీల్దార్ కార్యాలయం జలదిగ్బంధంలోనే ఉంది. వడపెరుం బాక్కం - మాధవరం మధ్య ప్రధాన రహదారిలో అడుగు మేర వర్షపునీరు ప్రవహి స్తుండగటంతో ఆ మార్గంలో వాహనాల రాక పోకలు స్తంభించాయి.



జలదిగ్బంధంలో పూందమల్లి తహసీల్దార్ ఆఫీసు

మధురాంతకంలో..

చెంగల్పట్టు జిల్లాలో రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు 20 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కు కున్నాయి. మధురాంతకం నుంచి ఎల్ ఎండ త్తూరు మీదుగా ఉత్తిరమేరూరు, కాంచీపురం వెళ్లే ప్రధాన రహదారి వద్ద నున్న ఈ గ్రామాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. శ్రీపెరంబుదూరు చెరువు నీటితో నిండడంతో దాని సమీపంలోని ప్రధానరహదా రులపై వరదనీరు ప్రవహిస్తోంది.



పూండి జలాశయం నుండి విడుదలవుతున్న జలాలు - పొంగి ప్రవహిస్తున్న శ్రీపెరంబుదూరు చెరువు - చెంబరంబాక్కం జలాశయం నుండి విడుదలైన జలాలతో పొంగి ప్రవహిస్తున్న అడయార్ వాగు

బాధితులకు సత్వర సాయం

వరద ప్రవాహ ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు ● 3 జిల్లాల కలెక్టర్ల సమీక్షలో ప్రకటించిన సీఎం స్టాలిన్





చెన్నై కంట్రోల్ రూం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో బలపడిన అల్పపీ డనం కారణంగా కురిసిన వర్షాలకు జలాశయాలు, చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, ఈ నేపథ్యంలో వరద ప్రాంతాల్లో ప్రభుత్వం తరఫున ముమ్మ రంగా సహాయక చర్యలు చేప డుతున్నామని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటిం చారు. శుక్రవారం ఉదయం ఆయన సచివాలయానికి వెళ్తు మెరీనాబీచ్ వద్దనున్న ఎళిలగం భవ నంలోని కంట్రోల్ రూమ్ తనిఖీ చేశారు. అక్కడి అధికారులతో రాష్ట్రంలో నెలకొన్న వరద పరిస్థితులు గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి జిల్లాల కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఆ జిల్లాల్లో బాధితు లకు చేపడుతున్న సహాయక చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా జిల్లాల్లో బాధితులకు అందాల్సిన అత్యవ సర చర్యలు అమలు చేయమని కలెక్ట ర్లను ఆదేశించారు. రెవెన్యూ శాఖ అద నపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ లఖానీ, రెవెన్యూ విపత్తుల స్పందన నిర్వహణ శాఖ ముఖ్య కార్యదర్శి పి.అ ముద ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం స్టాలిన్ మీడియాతో మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాల వల్ల తీవ్ర నష్టాంగానీ, ప్రాణనష్టాలుగానీ జరుగలే దని, గత తుఫాన్ వర్షాలకు నీటిమట్టం పెరిగిన జలాశయాలన్నీ పూర్తి స్థాయిలో నిండి, అదనపు జలాలు విడుదల చేయడం వల్ల పలు ప్రాంతాల్లో వరద పరిస్థితి నెలకొందన్నారు. తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి జిల్లాల్లో వర్షబీ భత్సం కారణంగా జనజీవనం స్తంభిం చిందన్నారు. వర్షసూచన వెలువడిన వెంటనే కలెక్టర్లందరినీ అప్రమత్తం చేశా నని, పలు దఫాలుగా వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు మంత్రులను కూడా పంపానని చెప్పారు. తెన్‌కాశి ప్రాంతానికి మంత్రి కేకేఎస్ఎస్ఆర్ రామచంద్రన్‌ను, తిరున ల్వేలి జిల్లాకు మంత్రి కేఎన్ నెహ్రూ నియమించినట్లు చెప్పారు. ఫెంగల్ తుఫాన్ బాధితుల కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు ఏమాత్రం చాలవన్నారు. ఇక రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నిండిన జలాశయాల్లో అదనపు జలాలను విడు దల చేసే విషయంలో ఆచితూచి వ్యవ హరిస్తున్నామని, చెంబరంబాక్కం, పూండి, పుళల్, తామ్రభరణి తదితర జలాశయాల సమీపంలో నివసిస్తున్నవా రికి వరద హెచ్చరిక చేసి వారిని సుర క్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు. జమిలి ఎన్నికలపై మిత్రపక్షా లతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టాలనే ఆలోచనలో ఉన్నట్లు స్టాలిన్ చెప్పారు.

కోర్టుకు హాజరైన వైగో



కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతున్న వైగో

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కేసుకు సంబంధించి ఎండీ ఎంకే ప్రధాన కార్యదర్శి వైగో శుక్రవారం దిండుగల్ కోర్టుకు హాజరయ్యారు. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో 'మక్కల్ నల కూట్టని' ఆధ్వర్యంలో దిండు గల్‌లో ఫిబ్రవరి 22వ తేది జరిగిన ఎన్నికల బహిరంగ సభలో వైగో ప్రసంగించారు. ఆ సమయంలో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి రాత్రి 10 గంటలకు పైగా ప్రచారం చేశారంటూ దిండుగల్ నగర నార్త్ పోలీసులు, ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో, జిల్లా కార్య దర్శి సెల్వరాఘవన్, నగర కార్యదర్శి సెల్వేంద్రన్, కూటమి పార్టీలకు చెందిన 12 మందిపై కేసు నమోదుచేశారు. ఈ కేసు దిండుగల్ మేజిస్ట్రేట్ కోర్టు-2లో విచారణ జరుగుతోంది. ఈ కేసు రద్దు చేయాలని కోరుతూ వైగో తరఫున మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ విచారించిన హైకోర్టు, ఈ కేసు విచారణ నాలుగు నెలల్లో ముగిం చాలని ఉత్తర్వులు జారీచేసింది. ఈ నేపథ్యంలో, దిండుగల్ కోర్టులో శుక్రవారం ఈ కేసు విచారణకు వచ్చింది. దిండుగల్ జేఎం-2 కోర్టు మేజిస్ట్రేట్ సౌమ్య మాథ్యూ ఎదుట వైగో, సెల్వరాఘవన్ సహా 12 మంది హాజరయ్యారు. అనం తరం కేసు విచారణ జనవరి 7వ తేదీకి వాయిదా వేస్తూ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు జారీచేశారు.

మంత్రిగా సెంథిల్ బాలాజీ ఎలా కొనసాగుతున్నారు...?

- మళ్లీ ప్రశ్నించిన సుప్రీంకోర్టు



పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): సెంథిల్ బాలాజీ మంత్రిగా ఎలా కొనసాగుతున్నారంటూ సుప్రీం కోర్టు మళ్లీ నిలదీసింది. చట్టవ్యతిరేక నగదు బదిలీ కేసులో ఈడీ అరెస్ట్ చేయగా, సెంథిల్ బాలాజి 461 రోజులు జైలులో ఉండి, బెయిలుపై విడుదలయ్యారు. అనంతరం మరుస టిరోజే ఆయన మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ నగరానికి చెందిన విద్యాకుమార్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. మంత్రి పదవిలో లేరంటూ కారణం చూపించి, బెయిలు పొందిన ఆయన, మరుసటిరోజే మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, దిగువ కోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో కేసు ప్రభావితం చేసే అవకాశ ముందని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకొని ఆయన బెయిలు రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ కేసును ఇటీవల విచారించిన సుప్రీం కోర్టు.. సెంథిల్ బాలాజీ బెయిలు పొందిన మరుసటిరోజే మంత్రి అవడాన్ని తప్పు బట్టింది. ఈ నేపథ్యంలో, ఈ కేసు మరోమారు శుక్రవారం విచారణకు రాగా.. సుప్రీంకోర్టు మరోమారు సెంథిల్ బాలాజీ వ్యవహారాన్ని తప్పుబట్టింది. ఈ వ్యవహా రంపై తగిన వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, సెంథిల్ బాలాజీని ఆదేశిం చింది. ఈ కేసులో ఈడీ తన వాదనలు రాతపూర్వకంగా సమర్పించేందుకు అను మతించింది. తదుపరి విచారణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది.

సమాచార దృష్టి

'కబీర్' పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మతసామరస్యం, ఫైనార్టీ వర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్న వారిని ప్రోత్సహించేలా ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం రోజున ముఖ్యమంత్రి 'కబీర్' పురస్కారం అందజేస్తుంటారు. రాష్ట్రంలో నివసిస్తున్న భారతీయులు ఈ పురస్కారానికి అర్హులు. ఆసక్తి కలిగిన వారు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను https://awards.in.gov అనే వెబ్‌సైట్‌లో ఈ నెల 15వ తేదీలోపు పంపించాలని సచివాలయం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

22 నుంచి 'ఇండియన్ డాన్స్ ఫెస్టివల్'

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మహాబలిపురంలో నెలరోజుల పాటు నిర్వహించే 'ఇండియన్ డాన్స్ ఫెస్టివల్' ఈ నెల 22న ప్రారంభం కానుంది. ఈ విషయమై పర్యాటక శాఖ అధికారులు మాట్లాడుతూ... దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రతి ఏటా మహాబలిపురంలో ఈ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామన్నారు. నెలరోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో, పలు రాష్ట్రాలకు చెందిన నాట్యం, సంగీత కళాకారుల పాల్గొని, భరత నాట్యం, కూచిపూడి, కథక్, ఒడిస్సీ, మోహినీఆట్టం సహా ప్రస్తుత గ్రామీణ కళారూపాలు ప్రదర్శించనున్నారని తెలిపారు.

చెస్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆహ్వానం

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా స్థాయి ఓపెన్, మహిళల చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 21,22 తేదీల్లో చెంగల్పట్టులోని విద్యాసాగర్ గ్లోబల్ పాఠశాలలో నిర్వహించనున్నారు. చెంగల్పట్టు జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనేందుకు వయోపరిమితి లేదు. ఈ పోటీల్లో తొలి 8 స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. మరిన్ని వివరాలకు 9790051308ను నెంబరు సంప్రదించవచ్చు.

'కుంభకరై'లో స్నానాలకు నిషేధం

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తేని జిల్లా పెరియకుళం సమీపం కుంభకరై జలపాతంలో పర్యాటకుల స్నానాలకు అటవీ శాఖ నిషేధం విధించింది. పశ్చిమ కనుమల కొండల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ జలపాతం వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంది. దీంతో, పర్యాటకుల భద్రత దృష్ట్యా జలపాతం సందర్శన, స్నానాలకు నిషేధం విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

భారతిదాసన్ వర్సిటీ సెమిస్టర్ పరీక్షల వాయిదా

బసిఎఫ్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): భారీవర్షాల కారణంగా తిరుచ్చి భారతిదాసన్ యూనివర్సిటీలో శుక్రవారం నిర్వహించాల్సిన యూజీ, పీజీ కోర్సుల సెమిస్టర్ పరీక్షలు వాయిదాపడ్డాయి. పరీక్షలు నిర్వహించే తేదీ త్వరలో ప్రకటిస్తామని వర్సిటీ ప్రకటన విడుదల చేసింది.

తండయార్‌పేటలో ఎకో పార్క్

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక తండయార్‌పేటలో రూ.6.24 కోట్లతో ఎకో పార్క్ ఏర్పాటుచేయనున్నారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ (జీసీసీ) పరిధిలోని తండయార్‌పేట మండల సమావేశం మండల కమిటీ అధ్యక్షుడు నేతాజీ గణేశన్ నేతృత్వంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో 73 తీర్మానాలు ఆమోదించారు. ఆ ప్రకారం, 38వ వార్డు ఎన్నూర్ రహదారిలోని రైల్వే స్థలంలో రూ.2.55 కోట్లతో చెరువు నిర్మాణం, కరుణానిధి నగర్ 3వ వీధిలో రూ.91 లక్షలతో కమ్యూనిటీ హాలు, 47వ వార్డు కెనాల్ వీధి-భారతీ నగర్ సమీపంలో రూ.6.24 కోట్లతో ఎకో పార్క్ సహా పలు తీర్మానాలు సమావేశం ఆమోదించింది.

బేకరీ ఉత్పత్తుల తయారీపై శిక్షణ

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పారిశ్రామిక ప్రోత్సాహక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు బేకరీ ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. హైదరాబాద్ కరాచీ బిస్కెట్, జీరా సాల్ట్ బిస్కెట్, క్రీమ్ బన్, రస్క్, పఫ్ తదితరాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే, 23,24 తేదీల్లో సోషల్ మీడియా, వెబ్ డిజైనింగ్‌పై రెండు రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై 18 ఏళ్లు నిండిన వారు ఈ శిక్షణలో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్న వారు 8668102600, 7010143022 అనే నెంబర్లు సంప్రదించి పేరు నమోదుచేసుకోవాలి.

తాంబరం-త్రివేండ్రం మధ్య ప్రత్యేక రైలు

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం తాంబరం-తిరువనంతపురం నార్త్ మధ్య ప్రత్యేక ఏసీ రైలు నడపనున్నట్లు దక్షిణ రైల్వే ఒక ప్రకటనలో తెలిపింది. నెం.06035 తాంబరం-తిరువనంతపురం నార్త్ ప్రత్యేక ఏసీ రైలు జనవరి 3,10,17,24,31 తేదీల్లో తాంబరం నుంచి రాత్రి 7.30 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11.30 గంటలకు తిరువనంతపురం నార్త్ చేరుకుంటుంది. మరుమార్గంలో నెం.06036 తిరువనంతపురం నార్త్-తాంబరం ప్రత్యేక ఏసీ రైలు జనవరి 5,12,19,26, ఫిబ్రవరి 2 తేదీల్లో తిరువనంతపురం నార్త్ నుంచి మధ్యాహ్నం 3.25 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 7.35 గంటలకు తాంబరం చేరుకుంటుంది. ఈ రైళ్ల రిజర్వేషన్ ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు.

రూ.2.22 కోట్ల బకాయిలు చెల్లించాలని ఆటోడ్రైవర్‌కు జీఎస్టీ నోటీసు

టినగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి సమీపం పెరియపేట్టై ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ మున్సర్‌బాషా కారు కొనేందుకు బ్యాంక్ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజులకు రూ 2.22 కోట్ల జీఎస్టీ బకాయిల నోటీసు అందింది. ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించమంటూ ఆ నోటీసులో ఉండడంతో దిగ్భ్రాంతి చెందిన మున్సర్‌బాషా, ఆ నోటీసు రావడానికి బ్యాంక్ రుణం కోసం మధ్యవర్తిగా వ్యవహరించిన వ్యక్తే కారణమని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాణియంబాడి ప్రాంతంలో ఆటో నడుపుకుని జీవనం సాగిస్తున్న మున్సర్‌బాషాకు ఆదే ప్రాంతంలో కోట్టై వీధికి చెందిన కాశిం అహ్మద్‌తో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజులకు ముందు కాశిం అహ్మద్ ఆతడికి వద్దకు వచ్చి ఆటోలు నడిపితే తక్కువ ఆదాయం వస్తుందని, కారు నడిపితే ఎక్కువ సంపాదన పెరుగుతుందని తెలిపారు. కారు కొనేందుకు తన వద్ద డబ్బు లేదని మున్సర్‌బాషా చెప్పగా, ఓ బ్యాంక్ నుండి రుణం మంజూరు చేయిస్తానని కాశిం తెలిపి ఆతడి ఆధార్, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ ఫొటోలు తీసుకుని తెల్లకాగితాలపై సంతకాలు పెట్టించుకున్నాడు. రుణం కోసం ఎదురు చేసే మున్సర్‌బాషాకు రెండు రోజులకు ముందు రిజిస్టర్ తపాలాలో ఓ నోటీసు అందింది. దానిని చదివి ఆతడు తీవ్ర దిగ్భ్రాంతి చెందాడు. ఆ నోటీసులో మున్సర్‌బాషా పేరుబూరులో కొత్తగా ప్రారంభించిన కర్మాగారం ఆర్థిక లావాదేవీల ప్రకారం జీఎస్టీగా రూ.2,22,95,859ను చెల్లించాల్సి ఉందని, వెంటనే ఆ పన్ను బకాయిలు చెల్లించమని ఉండటంతో హతాశుడయ్యాడు. బ్యాంక్ రుణం కోసం కాశిం తీసుకెళ్లిన ఆధార్, పాన్‌కార్డ్ వినియోగించి తన పేరుమీద పేరుబూరులో ఫ్యాక్టరీ ప్రారంభించి ఇలాంటి మోసానికి పాల్పడినట్టు గ్రహించి మున్సర్‌బాషా వాణియంబాడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని ఈ ఘరానా మోసానికి పాల్పడిన కాశిం అహ్మద్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు.



జీఎస్టీ బకాయిల నోటీసు పట్టుకుని తిరుగుతున్న ఆటో డ్రైవర్ మున్సర్‌బాషా

రేపు ఎన్‌టీబీసీ 50వ వార్షికోత్సవం

పార్టీస్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక పులియంతోప్ సమీపంలోని తెలుగు బాప్టిస్ట్ సంఘం (ఎన్‌టీబీసీ) 50వ వార్షికోత్సవం ఆదివారం జరుగనుంది. ఈ సందర్భంగా క్రీస్తు సువార్త పండుగలు 2024 - 2025 పేరుతో శని, ఆదివారాలు ఈ నెల 25,30, జనవరి 1వ తేదీ ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మద్రాసు సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ కాపరి రెవ ఎన్.రాజేంద్ర ప్రసాద్ ఈ సువార్త పండుగ కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు నగరంలోని తెలుగు వారందరిని సంఘ అధ్యక్షుడు వీకే బాబు కొండయ్య, కార్యదర్శి జి.బాబురావు, కోశాధికారి జె.పెడ్రిక్, సంఘ పెద్దలు, తదితరులు ఆహ్వానించారు.

30న పార్ట్‌టైం టీచర్ల బదిలీ కౌన్సెలింగ్

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పార్ట్ టైం టీచర్ల ఐచ్ఛిక బదిలీ కౌన్సెలింగ్ ఈ నెల 30వ తేదీ జరుగనుంది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ఆర్తి అన్ని జిల్లాల ప్రధాన విద్యాధికారులకు సర్క్యులర్ జారీచేశారు. తొలుత జిల్లా పరిధిలోను, అనంతరం జిల్లా నుంచి మరో జిల్లాకు ఐచ్ఛిక బదిలీ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. బదిలీ కౌన్సెలింగ్‌కు హాజరయ్యే ఉపాధ్యాయులు 'ఎమిస్' వెబ్‌సైట్‌లో ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించి, 24వ తేదీలోపు ధృవీకరించాలి. వంద మంది విద్యార్థులకు పైగా ఉన్న పాఠశాలలకు మాత్రమే ఈ బదిలీకి అనుమతించాలి. దివ్యాంగులు, బుద్ధిమాంద్యం కలిగిన వారి తల్లిదండ్రులు, శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి బదిలీ కౌన్సెలింగ్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

కల్పాక్కం తీరానికి కొట్టుకొచ్చిన పడవ

టినగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): చెంగల్పట్టు జిల్లా కల్పాక్కం సమీపం పుదుపట్టినం వద్ద కొయ్య పలకలతో తయారైన ఓ పడవ సముద్రంలో తేలుతూ తీరానికి కొట్టుకువచ్చింది. ఆ పడవను గమనించి జాలర్లు దానిని ఒడ్డుకు చేర్చి కల్పాక్కం పోలీసులు, మత్స్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ పడవలో బుద్ధుడి విగ్రహాలు, బౌద్ధమత ఆరాధన ముద్రలున్నాయి. ఆ పడవ మైనా, మాల్దీవులు లేదా బర్మా నుంచి పెనుగాలులకు తీరానికి కొట్టుకు వచ్చి ఉంటుందని జాలర్లు భావిస్తున్నారు. ఈ పడవకు ఓ వైపున ఆకుపచ్చ, కాషాయరంగు వస్త్రాల పైభాగంలో కూడిన చిన్న మందిరం కూడా ఉంది.



జోరుగా రంగుముగ్గుల విక్రయాలు

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మార్గళి మాసంలో మహిళలు తెల్లవారుజామున లేచి ఇళ్ల ముందు నీళ్లు చల్లి అందమైన, రంగులతో ముగ్గులు వేస్తుంటారు. తెల్ల ముగ్గు పిండితో వేసే ముగ్గుల మధ్యలో వివిధ రకాల రంగులు వినియోగిస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్లో రంగు రంగుల ముగ్గుల పిండి విక్రయాలు జోరందుకున్నాయి. 200 గ్రాముల రంగుల ముగ్గుపిండి రూ.10 నుంచి రూ.15 వరకు విక్రయిస్తున్నట్లు వ్యాపారులు తెలిపారు.



అందరికీ తుఫాన్ నివారణ సాయం

● పీఎంకే డిమాండ్



రాస్తారోకోలో పీఎంకే నేతలు, కార్యకర్తలు

బసిఎఫ్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): 'ఫెంగల్' తుఫాన్ కారణంగా నష్టపోయిన విల్లుపురం జిల్లాలో అందరికీ నివారణ సహాయం అందజేయాలని కోరుతూ పీఎంకే ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. తుఫాన్ బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన నివారణ సాయం దిండివనం సమీపంలోని కుట్టిగుట్టు, చుట్టుపక్కల గ్రామాల్లో ఇవ్వలేదని సమాచారం. దీంతో, ప్రజలతో కలసి పీఎంకే నేతలు రాస్తారోకో చేపట్టారు. అందరికీ నివారణ సహాయం అందించాలని పీఎంకే నేతలు డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న జిల్లా ఏఎస్పీలు రామకృష్ణన్, ప్రకాష్, దిండివనం సబ్ కలెక్టర్ దివ్యాన్ష్ నిగమ్, తహసీల్దార్ శివ అక్కడకు చేరుకొని ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ కారణంగా తిరుచ్చి-చెన్నై జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించాయి.

ఎల్ఐసీ ఉపకారవేతనానికి దరఖాస్తుల ఆహ్వానం

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): డిప్లొమా, డిగ్రీ చదివే విద్యార్థులకు ఎల్ఐసీ ఉపకారవేతనాలు అందిస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఎల్ఐసీ సంస్థ ప్రకటించిన ఉపకారవేతనానికి ఈ నెల 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. 2021 నుంచి గత ఏడాది వరకు ప్లస్ టూ, ఆయకు సమానమైన తరగతుల్లో 60 శాతం మార్కులు పొంది, ఈ ఏడాది కళాశాలల్లో చేరిన విద్యార్థులకు రూ.10వేల నుంచి రూ.40వేల వరకు ఉపకారవేతనం అందించనున్నారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలలోపున్న విద్యార్థులు https://licindia.in అనే వెబ్‌సైట్‌లో ఈ నెల 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి.

అలల ఉధృతికి రెండు పడవలు ధ్వంసం

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రామేశ్వరం సముద్ర ప్రాంతంలో కొద్దిరోజులుగా బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రామేశ్వరం, మండపం, పాంబన్ తదితర ప్రాంతాల్లోని సముద్రం అల్లకల్లోలంగా కనిపిస్తోంది. గంటకు 40 నుంచి 45 కిమీ వేగంతో గాలులు వీస్తుండగా, సముద్రపు అలలు సాధారణ స్థాయి కన్నా 5 నుంచి 8 అడుగుల మేర ఎగసి పడుతున్నాయి. ఈ ప్రాంతంలోని జాలర్ల గ్రామాలకు చెందిన జాలర్లు, సముద్ర వాతావరణం అనుకూలించకపోవడంతో చేపల వేటకు వెళ్లలేదు. అదే సమయంలో తమ పడవలను సురక్షితమైన తీర ప్రాంతంలో భద్రపరిచారు. ఈ నేపథ్యంలో, అలల ఉధృతి అధికంగా ఉండడంతో రామేశ్వరం ఒలైకుడ, మండపం తీరప్రాంతంలో నిలిపిన లారెన్స్ భూమి తదితరులకు చెందిన నాటు పడవ, పవర్ బోట్ తాళ్లు తెంపుకొని తీరానికి కొట్టుకొచ్చి, రక్షణ గోడను ఢీకొని ధ్వంసమయ్యాయి. పడవల ధ్వంసం కారణంగా రూ.3 లక్షల వరకు నష్టపోయినట్లు బాధిత జాలర్లు పేర్కొన్నారు.



ధ్వంసమైన పడవలు

రెండో దశ మెట్రో పథకానికి నిధులు అడగలేదు

● కేంద్రమంత్రి మనోహర్‌లాల్

టినగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాజధాని నగరం చెన్నైలో నిర్మిస్తున్న రెండో దశ మెట్రో రైల్వే ప్రాజెక్టుకు చెన్నై మెట్రోరైల్వే సంస్థ ఇప్పటిదాకా ఎలాంటి నిధులు కోరలేదని కేంద్ర గృహవసతి పట్టణాభివృద్ధి శాఖల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టార్ ప్రకటించారు. నగరంలో రూ.63,246 కోట్లతో మూడు మార్గాల్లో రెండో దశ మెట్రోరైలు నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. ఈ పథకానికి కేంద్రం నుంచి నిధుల మంజూరుకు సంబంధించి ఎలాంటి అనుమతి ఇవ్వకుండానే రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ పనులను ప్రారంభించింది. కనుక ఆది రాష్ట్ర ప్రభుత్వ పథకంగా భావించి ఆ ప్రాజెక్టుకు కేంద్రం నిధులు కేటాయించలేదు. ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రి స్టాలిన్ రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలంటూ ప్రధాని నరేంద్రమోదీని కలుసుకుని, ఆ తరవాత పలు లేఖలు రాసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ఈ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ నేపథ్యంలో రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టుకు కేంద్రం ప్రకటించిన నిధుల్లో ఇప్పటి వరకు ఎంతమేరకు నిధులు కేటాయించిందంటూ పార్లమెంట్ శ్రీపెరంబుదూర్ కాంగ్రెస్ ఎంపీ గోపీనాథ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర గృహవసతి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టార్ రాతపూర్వకంగా సమాధానమిస్తూ చెన్నై రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయడానికి అనుమతించిందని, అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణ సంస్థలు కోరినంత నిధులను నిర్దిష్ట సమయంలో నిధులను విడుదల చేస్తుందని తెలిపారు. ఈ రెండో దశ మెట్రోరైలు ప్రాజెక్టుకు నిధులు కోసం చెన్నైమెట్రోరైల్వే సంస్థ ఇప్పటివరకూ ఎలాంటి విజ్ఞప్తి చేయాలేదని మంత్రి స్పష్టం చేశారు.

దక్షిణ రైల్వే కార్మిక సంఘ ఎన్నికలు

డీఆర్ఈయూ, ఎస్ఆర్ఎంయూ ఎన్నిక

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణ రైల్వేలో పలిష్ఠ అనంతరం జరిగిన రైల్వే కార్మిక సంఘం ఎన్నికల్లో, ఎస్ఆర్ఎంయూ, డీఆర్ఈయూ సంఘాలు తలా 25,000 ఓట్లు సాధించి, గుర్తింపు పొందిన కార్మిక సంఘాలుగా ఎంపిక య్యాయి. దక్షిణ రైల్వేలో తొలిసారిగా 2007లో కార్మిక సంఘం గుర్తింపు కోసం నిర్వహించిన ఎన్నికల్లో ఎస్ఆర్ఎంయూ, డీఆర్ఈయూ తదితర కార్మిక సంఘాలు విజయం సాధించాయి. అనంతరం 2013లో జరిగిన ఎన్నికల్లో ఎస్ఆర్ఎంయూ విజయం సాధించగా, పలు కారణాలతో కార్మిక సంఘ ఎన్నికలు నిర్వహించలేదు. ఈ నేపథ్యంలో, 11 ఏళ్ల అనంతరం రైల్వే కార్మిక సంఘం ఎన్నికలు ఈ నెల 4,5,6 తేదీల్లో నిర్వహించారు. దక్షిణ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్, దక్షిణ రైల్వే కార్మికుల యూనియన్, దక్షిణ రైల్వే మజ్దూర్ యూనియన్ తదితర సంఘాలు ఎన్నికల్లో పోటీచేశాయి. దక్షిణ రైల్వే పరిధిలో చెన్నై, తిరుచ్చి, మదురై, సేలం, పాలక్కాడు, తిరువనంతపురం తదితర 6 రైల్వే డివిజన్లలోని 140 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో తపాలా ఓట్లు మినహా 88.91 శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో, ఆరు డివిజన్ల పరిధిలో 11 ప్రాంతాల్లో గురువారం ఉదయం 7 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. చెన్నై, తిరువనంతపురం, పాలక్కాడు తదితర డివిజన్లలో డీఆర్ఈయూ, మదురై, తిరుచ్చి తదితర డివిజన్లలో ఎస్ఆర్ఎంయూ, సేలంలో ఎస్ఆర్ఈఎస్ సంఘం ముందంజలో నిలిచాయి. సాయంత్రం ఓట్ల లెక్కింపు ముగిసింది. అందులో, ఎస్ఆర్ఎంయూ 26,132 ఓట్లు, డీఆర్ఈయూ 25,815 ఓట్లు సాధించాయి. ఆ ప్రకారం, పోలైన ఓట్లలో ఎస్ఆర్ఎంయూ 34 శాతం, డీఆర్ఈయూ 33.67 శాతం సాధించాయి. మొత్తం పోలైన ఓట్లలో 23,000 ఓట్లు (30 శాతం ఓట్లు) సాధించే సంఘాలకు 25 వేలకు పైగా ఓట్లు సాధించి అంగీకారం పొందాయి. ఎన్నికల్లో గెలిచిన సంఘాలు వచ్చే ఐదేళ్ల బాధ్యతల్లో ఉంటాయి. రైల్వే కార్మికుల సమస్యలపై ఈ సంఘాలు నేరుగా రైల్వే యాజమాన్యంతో చర్చల్లో పాల్గొనవచ్చు.

స్టేషన్‌లో ఆగకుండా వెళ్లిన రైలు... మళ్లీ వెనకొచ్చింది...!

● లోకో పైలట్ సస్పెన్షన్

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో ఆగకుండా వెళ్లిన రైలు మళ్లీ వెనుక్కు వచ్చిన వ్యవహారంలో లోకోపైలట్‌పై సస్పెన్షన్ వేటుపడింది. తిరునల్వేలి నుంచి తిరుచెందూర్ వెళ్లే రైలు శుక్రవారం ఉదయం 7.50 గంటలకు శ్రీవైకుంఠం సమీపంలోని తాతన్‌కుళం రైల్వేస్టేషన్ మీదుగా తిరుచెందూర్ వెళుతోంది. ఆ రైలు కోసం తాతన్‌కుళం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులున్నారు. కానీ, రైలు స్టేషన్‌లో ఆగకుండా వెళ్లడంతో ప్రయాణికులు ఆశ్చర్యపోయారు. కొద్దిసేపటికి ఈ విషయం గమనించిన లోకోపైలట్ రైలును మెల్లగా వెనక్కు తీసుకొచ్చాడు. రైలు వెనక్కు వస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ ఘటన కారణంగా లోకోపైలట్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. కాగా, ఆరు నెలల క్రితం తిరుచెందూర్ నుంచి పాలక్కాడుకు వెళ్లే రైలు కల్లానివెళ్లై రైల్వేస్టేషన్‌లో ఆగకుండా వెళ్లగా, ఈ విషయం తెలుసుకున్న డ్రైవర్ రైలును వెనుకకు నడిపి మళ్లీ స్టేషన్‌కు తీసుకురావడంతో, ఆ డ్రైవర్ సస్పెన్షన్‌కు గురయ్యారు.



రివర్స్‌లో వస్తున్న రైలు

సమావేశాలకు హాజరుకావాల్సిందే

● డీఎంకే ఎంపీలకు విప్

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): పార్లమెంటు సమావేశాలకు డీఎంకే ఎంపీలు తప్పక హాజరుకావాలని విప్ జారీ అయింది. పార్లమెంటు సమావేశాల్లో ముఖ్యమైన బిల్లులపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఎంపీలందరూ శుక్ర, శనివారాల్లో తప్పక హాజరుకావాలని విప్ జారీచేశారు.

మహిళను వేధించిన హిజ్రా అరెస్ట్

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక దుర్గైపాక్కంలో మహిళను వేధించిన హిజ్రాను పోలీసులు అరెస్ట్ చేశారు. దుర్గైపాక్కం ప్రాంతానికి చెందిన 43 ఏళ్ల మహిళ ఈ నెల 11వ తేదీ సాయంత్రం రోడ్డుపై నడిచి వెళుతుండగా, అటుగా నిల్చొని ఉన్న హిజ్రా, మహిళ బట్టలు పట్టుకొని లైంగిక వేధింపులకు పాల్పడింది. హిజ్రా దాడిలో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారించిన దుర్గైపాక్కం పోలీసులు, కన్నగినగర్ సునామీ క్వార్టర్స్‌కు చెందిన హిజ్రా అజిత్ అలియాస్ అనామిక (23)ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి జైలుకు తరలించారు.

కత్తితో పాఠశాలకు వచ్చిన విద్యార్థి అరెస్ట్

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కత్తితో పాఠశాలకు వచ్చిన విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేశారు. దిండుగల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థి, సహచర విద్యార్థుల మధ్య కొద్దిరోజుల క్రితం ఘర్షణ జరిగింది. ఈ నేపథ్యంలో తనతో ఘర్షణకు పాల్పడిన వారిని బెదిరించేందుకు ఆ విద్యార్థి పుస్తకాల బ్యాగులో కత్తి పెట్టి పాఠశాలకు తెచ్చాడు. సాయంత్రం పాఠశాల సమయం ముగిసిన వెంటనే, ఆ విద్యార్థి బ్యాగు నుంచి కత్తి తీసి బెదిరించాడు. ఈ విషయమై దిండుగల్ వెస్ట్ పోలీసులు కేసు నమోదుచేసి అక్కడకు చేరుకొని విద్యార్థిని అరెస్ట్ చేసి కత్తి స్వాధీనం చేసుకున్నారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ

పార్టీస్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): మదురైలో ఓ ప్రయాణికుడు ఆటోలో రూ. 3 లక్షలు మర్చిపోగా ఆ ఆటో డ్రైవర్ తిరిగి ప్రయాణికుడి ఇంటికి వెళ్లి అప్పగించిన తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మదురైలో ఆర్.పిచ్చాయ్ అనే వ్యక్తి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మదురైలోని ఎస్ఎస్ కాలనీలో నివసిస్తున్న ఓ వ్యక్తి తన కుటుంబంతో నగలు కొనుగోలు చేసేందుకు 3 లక్షల నగదు సంచితో పిచ్చాయ్ ఆటోలో వెళ్లారు. నగల దుకాణంలో వెళ్లిన ఆ వ్యక్తి తాను ప్రయాణించిన ఆటోలోనే నగదు సంచిని మర్చిపోయారు. ఇదిలా ఉండగా తన ఆటో వెనుక సీట్లో ఉన్న సంచిలో రూ.3 లక్షలు చూసి అది ఆటో దిగి వెళ్లిన వ్యక్తిదని నిర్ధారణ చేసుకున్నాడు. ఇది ఇలా ఉండగా పిచ్చాయ్ నడిపిన ఆటో నెంబర్‌ను ఆధారంగా కొని ఆ సంచి పరిశీలిస్తున్న వ్యక్తి ఫోన్ చేసి తాను శివ అని పరిచయం చేసుకుని ఆ ఆటోలో నగదు సంచిని మర్చిపోయినట్టు తెలియజేయడంతో, పిచ్చాయ్ ఆటోలో శివ ఇంటికే వెళ్లి నగదు అప్పగించాడు. ఈ విషయం తెలిసిన మదురై కార్పొరేటర్ కుమరవేలు, కుటుంబ సభ్యులు పిచ్చాయ్ నిజాయితీని మెచ్చుకుని అభినందించారు.



ఆటో డ్రైవర్ పిచ్చాయ్‌ని అభినందిస్తున్న మదురై కార్పొరేటర్ కుమరవేలు, శివ కుటుంబ సభ్యులు

10 నుంచి 'ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్'

పెరంబూర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మదురై, పొల్లాచ్చి, చెన్నై తదితర ప్రాంతాల్లో జనవరి 10న 'ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్' జరుగనుంది. ఇందులో 9 దేశాలకు చెందిన భారీ పతంగులు ఎగురవేయనున్నారని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 2015లో పొల్లాచ్చిలో పొంగల్ పండుగ సందర్భంగా 'ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్' ప్రారంభించారు. పదేళ్లుగా పొల్లాచ్చిలో మాత్రమే ఈ ఫెస్టివల్ నిర్వహిస్తుండగా, వచ్చే ఏడాది పొంగల్ సందర్భంగా చెన్నై, మదురైలో కూడా నిర్వహించనున్నామని తెలిపారు. ఆ ప్రకారం, జనవరి 10 నుంచి 12వ తేదీ వరకు ఈసీఆర్‌లోని తిరువిడందై, జనవరి 14 నుంచి 16వ తేదీ వరకు పొల్లాచ్చి, జనవరి 18-19 తేదీల్లో మదురైలో ఈ ఫెస్టివల్ జరుగుతుందని, ఇందులో థాయిలాండ్, బెల్జియం, బ్రెజిల్, వియత్నాం, జపాన్, ఫ్రాన్స్ సహా 9 దేశాలకు చెందిన వారు పాల్గొంటారని అధికారులు తెలిపారు.

తిరువణ్ణామలైలో ఆహార పొట్లాల పంపిణీ

● పాల్గొన్న పొంగులేటి

వాషర్‌మెన్‌పేట, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిరువణ్ణామలైలో కార్తీక దీపోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు తమిళనాడు రాష్ట్ర బీజేపీ జాతీయ కో ఇన్‌ఛార్జ్, సీనియర్ నేత డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఆహార పొట్లాలను శుక్రవారం పంపిణీ చేశారు. తిరువణ్ణామలై నార్త్, సౌత్ జిల్లా విభాగాల అధ్యక్షులు ఆర్.బాలసుబ్రమణ్యం, సీనివాసమూర్తి, రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షుడు శంకర్, స్థానిక బీజేపీ నేతలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఆహార ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న పొంగులేటి సుధాకర్ రెడ్డి, తదితరులు

రూ.199కే సంక్రాంతి గిఫ్ట్ ప్యాకెట్

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని సహకార రేషన్ షాపుల్లో పొంగల్ గిఫ్ట్ ప్యాకెట్ విక్రయం ప్రారంభమైంది. దీన్ని మూడు కేటగిరీలుగా విభజించారు. ఇదే విషయమై సహకార శాఖ రిజిస్ట్రార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. సహకార శాఖ రేషన్ దుకాణాల్లో ఈ సంక్రాంతి గిఫ్ట్ ప్యాకెట్లను విక్రయించనున్నట్లు వెల్లడించారు. ఈ గిఫ్ట్ ప్యాకెట్‌ను స్వీట్ సంక్రాంతి గిఫ్ట్ ప్యాక్ పేరుతో రూ.199, పొంగల్ స్పెషల్ గిఫ్ట్ ప్యాక్‌ను రూ.499, సంక్రాంతి బిగ్ స్పెషల్ గిఫ్ట్ ప్యాక్‌ను రూ.999కు విక్రయించనున్నారు.

పౌర్ణమి గిరిప్రదక్షిణ శుభ ఘడియలు

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెల పౌర్ణమి రోజున తిరువణ్ణామలైలో గిరిప్రదక్షిణ చేసేందుకు లక్షల మంది భక్తులు వస్తుంటారు. అయితే, ఈ నెలలో పౌర్ణమికి ఒక రోజు ముందు కార్తీక మహా దీపోత్సవం జరుగనుంది. దీంతో కార్తీక దీపోత్సవాల్లో భాగంగా శుక్రవారం వేకువజామున 4 గంటలకు భరణి దీపం వెలిగించగా, సాయంత్రం మహాజ్యోతిని వెలిగించారు. మరోవైపు శనివారం పౌర్ణమి కావడంతో భక్తులు గిరి ప్రదక్షిణకు వస్తారు. అయితే, పౌర్ణమి ఘడియలు శనివారం సాయంత్రం 4.15 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు అంటే 15వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3.13 నిమిషాల వరకు ఉంటాయి. ఈ సమయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేస్తే మంచిదని వేద పండితులు సూచించారు.

మాజీ ఎమ్మెల్యే అనుచరుడి అరెస్ట్

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక తరమణిలో సీనియర్ హెడ్ కానిస్టేబుల్‌పై దాడి కేసులో మాజీ ఎమ్మెల్యే అనుచరుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ స్టేషన్‌లో కన్నన్ (38) సీనియర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 8వ తేదీ రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న కన్నన్ తరమణిలోని ఒక టాస్మాక్ దుకాణం వద్ద ఇద్దరు వ్యక్తులను మందలించారు. అయితే, వారు మద్యం మత్తులో కన్నన్‌తో వాగ్వాదానికి దిగి ఆయనపై దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన కన్నన్‌ను పోలీసులు ఆస్పత్రిలో చేర్పించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు... కేకే నగర్‌కు చెందిన శంకర్ (29)ని అరెస్టు చేశారు. ఈయన అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే అనుచరుడిగా గుర్తించారు.

పీఎంశ్రీ పథకంలో తమిళనాడు చేరలేదు

● కేంద్రమంత్రి వెల్లడి

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పీఎంశ్రీ పథకంలో తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చేరలేదని కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. డీఎంకే ఎంపీ గిరిరాజన్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ 2020లో జాతీయ విద్యా విధానంలో భాగంగా ప్రధానమంత్రిశ్రీ (పీఎంశ్రీ) పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ పథకంలో తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికీ చేరలేదని ఆయన గుర్తు చేశారు. 8వ తరగతి తర్వాత డ్రాపౌట్లను తగ్గించేందుకు వీలుగా జాతీయ మెట్రిక్ విద్యా పథకం కింద అందించే ఆర్థిక సాయం కోసం ఎలాంటి నిధులను కేటాయించలేదని, ప్రభుత్వానికి కేటాయించే నిధులను సంబంధిత విద్యార్థుల ఖాతాలకే బదిలీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కాలువలో పడిన మహిళను కాపాడిన పోలీసులు

బసిఎఫ్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక విరుగంబాక్కంలో డ్రైనేజీ కాలువలో పడిన మహిళను పోలీసులు రక్షించారు. నటేసన్ నగర్‌లో ఏఎస్, ఏఏఎస్ అధికారులు క్వార్టర్స్ ఉన్నాయి. ఈ ప్రాంతంలో పోలీసులు 24 గంటలు బందోబస్తు ఉంటారు. అదే ప్రాంతంలో డ్రైనేజీ గుంతలో ఓ మహిళ పడడం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీవ షణ్ముగం నేతృత్వంలో ఘటనా స్థలానికి చేరుకొని మహిళను రక్షించి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పాలారులో తోళ్ల పరిశ్రమల వ్యర్థాలు

● చర్యలు చేపట్టాలంటూ గ్రామస్తుల ఆందోళన

బసిఎఫ్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిరుపత్తూర్ జిల్లాలోని పాలారు నదిలో తోళ్ల కర్మాగారాల వ్యర్థాలు కలుస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆంబూరు, వాణియంబాడి సమీపంలో కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాలారు నదికి నీటి రాక అధికమైంది. ఈ క్రమంలో వాణియంబాడి, చుట్టుపక్కల ఉన్న తోళ్ల కర్మాగారాలు తమ వద్ద జలాలను పాలారు నదిలోకి మళ్లిస్తున్నారు. దీంతో, మారాపట్టు ప్రాంతంలోని వంతెన వద్ద పాలారులో వ్యర్థ జలాలు కలసి నురగలుగా మారుతోంది. వ్యర్థ జలాలు వదులుతున్న తోళ్ల కర్మాగారాలపై చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత రైతులు, ప్రజలు జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు, రైతులు శుక్రవారం పాలారు నదిలో దిగి నిరసన తెలిపారు.





పాలారు నదిలో వ్యర్థాలతో కూడిన నురగ - ఆందోళన చేస్తున్న గ్రామస్తులు


సౌందరనాయకి

కళామతల్లి సేవలో 'కళామంజరి'

● సింగపూర్‌లో విరాజిల్లుతున్న 'సౌందర్యం'
● సంగీత శిక్షణ ఇస్తున్న సౌందరనాయకి

'సౌందరనాయకి వైరవన్' సింగపూర్ తమిళులందరికీ బాగా పరిచయమైన పేరు. తమిళభాష, తమిళ సంస్కృతీ సంప్రదాయాల ప్రాముఖ్యతను విశ్వవ్యాప్తంగా ఎలుగెత్తి చాటుతున్న కర్ణాటక సంగీత కళాకారిణి. భావితరాలకు కర్ణాటక సంగీతాన్ని అందించాలన్న తపనతో కళామంజరి అనే సాంస్కృతిక సంస్థను ప్రారంభించి గాత్ర శిక్షణతో పాటు వాయిద్యాలపై కూడా శిక్షణ ఇస్తున్నారు. చిన్నారులకు తమిళ కవుల గొప్పదనం తెలిసేలా వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహిస్తున్నారు. సింగపూర్‌లో తమిళ భాష, కళాసేవ చేస్తున్న సౌందరనాయకి జీవన ప్రస్థానం నేటి తరుణిలో...

- ఆంధ్రజ్యోతి, చెన్నై


తమిళ సంఘంతో ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా


సౌందరనాయకితో శిక్షణ పొందిన సింగపూర్ యువత

తరుణి

వివాహం... స్థిర నివాసం....

కారైక్కుడిలో జన్మించిన సౌందరనాయకి పెళ్ళయిన తర్వాత భర్తతోపాటు సింగపూర్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. చిన్నప్పటి నుండే కర్ణాటక సంగీతం నేర్చుకోవడంతో పది, పన్నెండు పబ్లిక్ పరీక్షలకు కొంత కాలం దూరమయ్యారు. కాలేజీ చదువుల కోసం మూడేళ్లు చెన్నై నగరవాసం. ఇలా వరుసగా వచ్చిన అడ్డంకులను అధిగమించి తన సంగీతానికి తుదిమెరుగులు దిద్దుకున్నారు. సింగపూర్‌లో నాలుగు అధికార భాషల్లో తమిళం కూడా ఒకటి. అందుకే ఆ దేశంలోని ప్రజల్లో అత్యధికశాతం మందికి తమిళభాషపై ఆసకి ఉన్నట్లు గమనించారు. అక్కడే పలు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వారిలో తమిళ భాష సంస్కృతీ సంప్రదాయాలను ఇనుమడింపజేశారు. అక్కడే కర్ణాటక సంగీతాన్ని కూడా నేర్చుకున్నారు. కారైక్కుడిలో గానం చేసే అవకాశం లేకపోయిందని బాధపడే సౌందరనాయగి సింగపూర్ సంగీత సభల్లో కర్ణాటక సంగీతకచేరీలు నిర్వహించి తన గానామృతంతో అక్కడి శ్రోతలను ఓలలాడించారు. కర్ణాటక సంగీతాన్ని, తమిళ సంస్కృతినీ మేళవించేలా 2018లో 'కళామంజరి' అనే సంస్థను ప్రారంభించారు. చెన్నై తమిళ సంఘంతో గత యేడాది అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ మేరకు 'కళామంజరి'లో శిక్షణ పొందే విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైనవారికి తమిళ సంఘం ధ్రువీకరణ పత్రాలను అందజేసింది. గాత్రానికే పరిమితం కాకుండా మృదంగం, వైలన్, వీణ, భరతనాట్యంలో శిక్షణ ఇచ్చే కళామంజరి సంస్థను ఉన్నత స్థితికి తీసుకెళ్లారు.



సిండా సంస్థకు విరాళమిస్తున్న సౌందరనాయకి - భారతియార్, భారతిదాసన్, తిరువళ్లువర్‌పై పోటీలు నిర్వహించి సింగపూర్ బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సందర్భంగా

అముదే తమిళే...

సంగీతాన్ని తమిళాన్ని అనుసంధానం చేయాలనే ఆసక్తి సౌందరనాయకికి అధికంగా ఉండేది. అందుకు అనువైన సమయం కోసం ఎదురుచూశారు. 2014లో తమిళభాషతో సంగీతాన్ని మేళవించి సీడీలను రూపొందించి విడుదల చేశారు. ఇప్పటివరకు ఆరు సీడీలను విడుదల చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తమిళులందరినీ ఆకట్టుకున్నారు. ఈ విషయమై సౌందరనాయకి మాట్లాడుతూ.. "తిరుక్కురళ్‌ను ప్రధానంగా చేసుకుని సింగపూర్ కవి ఒకరు 150 యేళ్ళ క్రితం 'నన్నెరి తంగం' పేరుతో ఓ గ్రంథాన్ని రచించారు. తిరుక్కురళ్‌కు సంబంధించి సింగపూర్‌లో వెలువడిన మొదటి తమిళ సాహిత్య గ్రంథం అదేనని చెబుతున్నారు. ఆ గ్రంథంలోని పాటలతో సీడీ రూపొందించాం. ఆ తర్వాత తిరువిరాట్టై మణిమాలై తదితర తమిళ సాహిత్యగ్రంథాల ఆధారంగా చేసుకుని పలు సీడీలను వెలువరించి సింగపూర్‌లో తమిళభాషకు పట్టం కట్టేలా కృషి చేస్తున్నాం. ప్రస్తుతం భారతిదాసన్ రచించిన కొన్ని పాటలతో 'అముదే తమిళే' పేరుతో ఓ ఆడియో సీడీని గత జూన్ 2 న ఆవిష్కరించగా, ఆ సీడీలో ఉన్న ఆరు పాటలకు ఆచార్య ఇళంగోవన్ వ్యాఖ్యానం చేసారు. 'అముదే తమిళే' సీడీ ఆవిష్కరణ సందర్భంగా కళామంజరి ఆధ్వర్యంలో వక్తృత్వ, వ్యాసరచన, పాటల పోటీలు కూడా నిర్వహించామని సౌందరనాయకి తెలిపారు... ఆ సీడీల అమ్మకం వల్ల, వివిధ పోటీలు నిర్వహన ద్వారా వచ్చిన ఆదాయంలో అధికమొత్తాన్ని సింగపూర్‌లోని 'సిండా' సంస్థకు విరాళంగా ఇచ్చినట్టు సౌందరనాయకి తెలిపారు. ప్రస్తుతం తమ సంస్థలో శిక్షణ పొందినవారంతా వివిధ దేశాల్లో సంగీత విద్వాంసులు రాణిస్తున్నారని ఆమె వివరించారు. సింగపూరు తమిళ యువతీయువకులు కర్ణాటక సంగీతం, భరతనాట్యం నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. తమిళేతరులు కూడా తమ సంస్థ ద్వారా శిక్షణ పొందుతుండటం తనకెంతో ఆనందాన్ని కలుగజేస్తోందని సౌందరనాయకి చెప్పారు.

ఎన్‌ఎల్‌సీలో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభం


వాణిజ్య కార్యకలాపాల ప్రారంభోత్సవంతో ప్రసన్నకుమార్ మోటుపల్లి

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్‌ఎల్‌సీ)కి చెందిన తొలి సూర్‌క్రిటికల్ పవర్ ప్లాంట్‌లో వాణిజ్య కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఇదే విషయంపై ఎన్‌ఎల్‌సీ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘటంపూర్‌లో నైవేలి ఉత్తర్‌ప్రదేశ్ పవర్ లిమిటెడ్ (ఎన్‌యూపీపీఎల్), ఉత్తర ప్రదేశ్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (యూపీఆర్‌వీయూఎన్‌ఎల్) సంయుక్తంగా నిర్మించిన 660 మెగావాట్ల ఘటంపూర్ థెర్మల్ పవర్ ప్లాంట్ (జీటీపీపీ)లో వాణిజ్య కార్యకలాపాలకు ఈ నెల 7వ తేదీ ట్రయల్ నిర్వహించగా, పూర్తిస్థాయి కార్యకలాపాలు ఈ నెల 12వ తేదీ నుంచి ప్రారంభమైనట్టు పేర్కొంది. ఎన్ఎల్‌సీఐఎల్ సూపర్‌క్రిటికల్ పవర్ జనరేషన్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిందని తెలిపింది. కంపెనీ ఎనర్జీ పోర్ట్ ఫోలియో అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంది. ఈ సందర్భంగా ఎన్‌ఎల్‌సీఐఎల్ సీఎండీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. ఘటంపూర్‌లో ఎన్‌ఎల్‌సీఐఎల్ మొదటి దశ సూపర్‌క్రిటికల్ పవర్ ప్లాంట్ విజయంతంగా ప్రారంభించడం ఇంధన స్థిరత్వం వైపు మా ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయి సూచిస్తుందన్నారు. సూపర్‌క్రిటికల్ టెక్నాలజీ తక్కువ ఉద్గారాలు, అధిక ఉష్ణ సామర్థ్యం, స్థిరమైన ఇంధన ఉత్పత్తి నిర్ధారిస్తుందన్నారు. ఇంధన రంగంలో భారతదేశం ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

ముగిసిన 'ఏవీపీఎన్ సౌత్ ఏషియా సమ్మిట్'


సదస్సులో ప్రముఖులు

అడయార్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నగరంలో రెండు రోజుల పాటు జరిగిన 'ఏవీపీఎన్ సౌత్ ఏషియా సమ్మిట్ 2024' విజయవంతంగా ముగిసింది. 'న్యూ రియాలిటీస్ - న్యూ అపర్చునిటీస్' అనే థీమ్ పేరుతో 40 సెషన్లపాటు నిర్వహించగా, ఈ సెషన్‌లో దాదాపు 90 మంది స్పీకర్లు పాల్గొన్నారు. వీరిలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన నీతి ఆయోగ్, సింగపూర్ యూనివర్శిటీకి చెందిన సోషల్ సైన్స్, బ్లూ ప్లానెట్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటు చెన్నై కార్పొరేషన్ కమిషనర్ జె.కుమారగురుబరన్, ఆరోగ్య శాఖ అదనపు కార్యదర్శి సుప్రియా సాహూ, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన నాన్ ముదల్వాన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇన్నోసెంట్ దివ్య తదితరులు పాల్గొన్నారు. ఇందులో సౌత్ ఏషియా సోషల్ ఛాలెంజెస్, క్లైమేట్ ఛేంజెస్, యూత్ ఎంపవర్‌మెంట్, జెండర్ క్వాలిటీ తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.

నేడు 'చెన్నపురిలో తెలుగు తేజం' గ్రంథావిష్కరణ

ప్యారీస్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సమితి ఆధ్వర్యంలో జరిగే నెలనెల వెన్నెల కార్యక్రమంలో భాగంగా 'చెన్నపురిలో తెలుగు తేజం' గ్రంథావిష్కరణ శనివారం జరగనుంది స్థానిక మైలాపూర్‌లోని ఆంధ్ర మహిళా సభ ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు సమితి అధ్యక్షులు అజంతా కనిగెలుపుల శంకర రావు అధ్యక్షతన సభ జరుగుతుంది. ముఖ్య అతిథి కళాశాల విశ్రాంత ఆచార్యులు ఎల్‌బీ శంకర్‌రావు చెన్నపురిలో తెలుగు తేజం - అమరజీవి పొట్టి శ్రీరాముల స్మారక భవనం అనే గ్రంథాన్ని ఆవిష్కరించనున్నారు. విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కాసల నాగభూషణం, రచయిత్రులు జలంధర, సరోజిని ప్రేమ్‌చంద్, శ్రీరాజ్యలక్ష్మీ ఫౌండేషన్ అధినేత పి.పూర్ణిమ, జనని కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, డాక్టర్ కల్పనా గుప్తా తదితరులు పాల్గొననున్నారు.

రాజేశ్వరి విశ్వనాథన్ స్మారక రక్తదాన శిబిరం


శిబిరాన్ని ప్రారంభిస్తున్న వీఐటీ ఛాన్సలర్ విశ్వనాథన్

వేలూరు, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వీఐటీ యూనివర్సిటీలో శుక్రవారం రాజేశ్వరి విశ్వనాథన్ స్మారకార్థం వీఐటీ ఎన్‌సీసీ, రెడ్ రిబ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని వర్సిటీ ఛాన్సలర్ విశ్వనాథన్ ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థినీ, విద్యార్థులు, లెక్చరర్లు, ఉద్యోగులు మొత్తం 350 మంది రక్తదానం చేశారు. స్థానిక అడుక్కంపారై ప్రభుత్వాస్పత్రి, గుడియాత్తం ప్రభుత్వాసుపత్రి, సీఎంసీ ఆసుపత్రి, నారాయణి ఆసుపత్రుల్లో ఉన్న బ్లడ్ బ్యాంక్‌లకు 350 యూనిట్లు పంపినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వీఐటీ వర్సిటీ ఉపాధ్యక్షులు శంకర్ విశ్వనాథన్, శేఖర్ విశ్వనాథన్, వీఐటీ భోపాల్ ట్రస్టీ రమణి బాలసుబ్రమణ్యం తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నీలగిరిని ముంచెత్తిన వర్షాలు


రోడ్డుకు అడ్డంగా కూలిన వృక్షాన్ని తొలగిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

టి.నగర్, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): నీలగిరి జిల్లాలో మళ్ళీ కుండపోతగా వర్షాలు కురిశాయి. కొండ రైలు మార్గంలో చెట్లు కూలిపడటంతో ఊటీ - కున్నూరు మధ్య రైలు సేవలను రద్దు చేశారు. నీలగిరి జిల్లాలో ఫెంగల్ తుఫాన్ కారణంగా గత వారం భారీ వర్షాలు కురిశాయి. గత కొద్ది రోజులుగా జిల్లా అంతటా ఎండలు కాయగా, గురువారం జిల్లా అంతటా విస్తారంగా వర్షాలు కురిశాయి. గురువారం ఉదయం నుంచి మంచుతో కూడిన జల్లులు ప్రారంభమై వర్షం తీవ్రరూపం దాల్చింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురవటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ వర్షం కారణంగా ఊటీ కోతగిరి రహదారిలో మైనెలై ప్రాంతంలో రహదారికి అడ్డంగా ఓ వృక్షం కూలిపడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఊటీ అగ్నిమాపకదళం హుటాహుటిన వెళ్ళి ఆ చెట్టును తొలగించారు. ఇదే విధంగా కొండరైలు మార్గంలో ఊటీకి చేరువగా ఉన్న కేట్టి రైల్వేస్టేషన్‌పై పట్టాలపై ఓ పెద్ద చెట్టు కూలిపడింది. దీనితో ఊటీ - కున్నూరు మధ్య హిల్‌ట్రైన్ సేవలు రద్దయ్యాయి. వర్షాల కారణంగా ఊటీలోని పర్యాటక ప్రాంతాల్లో జనసంచారం బాగా తగ్గింది. ఊటీ బొటానికల్ పార్కులో మాత్రం పర్యాటకుల రద్దీ కనిపించింది. జిల్లాలో శుక్రవారం ఉదయం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొడనాడులో 22 మి.మీ.లు, ఊటీలో 16.5 మి.మీ.లు, గ్లెన్‌మార్గన్‌లో 16 మి.మీ.లు, కోతగిరిలో 8 మి.మీ.లు, కున్నూరులో 6.7 మి.మీ.లు, ఎమరాల్డ్‌లో 6 మి.మీ.లు, అప్పర్‌భవానీలో 3.మి.మీ.ల వర్షపాతం నమోదైంది.


కొండరైలు మార్గంలో చెట్టును తొలగిస్తున్న కార్మికులు


ఊటీ బొటానికల్ గార్డెన్‌లో పర్యాటకులు


'ఫెంగల్' తుఫాన్ నివారణ చర్యలకోసం మంత్రులు, డీఎంకే ఎమ్మెల్యేల ఒక నెల వేతనం రూ.1,30,19.750 చెక్‌ను సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందజేస్తున్న డీఎంకే ప్రధాన కార్యదర్శి దురైమురుగున్, ప్రభుత్వ విప్ కె.రామచంద్రన్

ఎస్ఆర్ఐహెచ్ఈఆర్‌లో గ్యాడ్యుయేషన్ డే



అడయార్, డిసెంబరు 13 (ఆంధ్ర జ్యోతి): స్థానిక పోరూర్‌లోని రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో శుక్రవారం గ్యాడ్యుయేషన్ డే జరిగింది. ఇందులో రాష్ట్ర ఆరోగ్య శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి సుప్రియా సాహూ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రో చాన్సెలర్ ఆర్‌వీ సెంగుట్టువన్, వైస్ చాన్సెలర్ డాక్టర్ ఉమా శేఖర్, ఎస్ఆర్ఐహెచ్ఈఆర్ అలీడ్ హెల్త్ సైన్సెస్ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుత్తణి ఆలయంలో భక్తుల రద్దీ


మురుగన్ ఆలయం క్యూలైన్లలో భక్తులు

తిరుత్తణి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): కార్తీక దీపోత్సవం సందర్భంగా తిరుత్తణి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం మహా దీప వేడుకలు జరిగాయి. ఉదయం ఉత్సవమూర్తులకు అభిషేకాలు, అలంకరణ, దీపారాధన నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఆలయం ఎదురుగా ఉన్న కొండపై మహా దీపం వెలిగించారు. ఈ వేడుకలు సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వంద ప్రత్యేక బస్సులు నడిపారు. సాయంత్రం మహాదీపం వెలిగించే వరకు భక్తులు వేచిఉన్నారు. అనంతరం వెండి నెమలి వాహనంలో ఉత్సవమూర్తులు మాడవీధుల్లో విహరించారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా 100 మందికి పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రేపు అమరజీవి ఆత్మార్పణ దినం

ప్యారీస్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): స్థానిక మైలాపూర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి 72వ వర్ధంతిని ఆత్మార్పణ దినంగా పాటించనున్నారు. ఉదయం 10 గంటలకు కమిటీ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్ రెడ్డి సభాధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆథారిటీ, మెంబర్ సెక్రటరీ జె.మేఘనాథ రెడ్డి, విశిష్ట అతిథిగా ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి కె శ్రీలక్ష్మీమోహన్ రావు, కమిటీ నిర్వాహకులు, సభ్యులు హాజరుకానున్నారు. కార్యక్రమంలో భాగంగా టినగర్ కేసరి మహోన్నత పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులు 'మళ్లీ పుడితే..' అనే నాటిక ప్రదర్శిస్తారని కమిటీ కార్యదర్శి, కోశాధికారి వి.కృష్ణారావు ఓ ప్రకటనలో తెలిపారు.

చిత్రజ్యోతి

'కూలీ' కోసం తలైవర్ కూల్ స్టెప్స్...



సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా యంగ్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కూలీ'. రజనీకాంత్ పుట్టిన రోజున పురస్కరించుకుని గురువారం రాత్రి 'చికిటు వైబ్' అంటూ సాగే ఓ పాట గ్లింప్స్‌ను చిత్ర బృందం రిలీజ్ చేసింది. ఇందులో రజనీకాంత్ కూల్‌గా స్టెప్స్ వేస్తూ ఆలరించారు. శరవేగంగా జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే యేడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ చిత్రంలో రజనీకాంత్, ఉపేంద్ర, అమీర్ ఖాన్, శృతిహాసన్ వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. సన్ పిక్చర్స్ పతాకంపై దయానిధి మారన్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మ్యూజికల్ సెన్సేషన్ అనిరుధ్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. తాజాగా విడుదలైన టైటిల్ రివీల్ వీడియోలో వచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ సంగీత ప్రియులను అమితంగా ఆకట్టుకున్న విషయం తెల్సిందే. కాగా, 'జైలర్', 'వేట్టయన్' వంటి వరుస హిట్ చిత్రాల తర్వాత 'కూలీ' చిత్రంలో తలైవర్ నటిస్తున్న విషయం తెల్సిందే.

ఫిబ్రవరిలో 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబమ్'


'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబమ్'లో ఓ దృశ్యం

ధనుష్ దర్శకత్వంలో రూపొందుతున్న 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబమ్' మూవీ ఫిబ్రవరి 7వ తేదీ విడుదల చేయనున్నట్టు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఇందులో ధనుష్ సోదరి కుమారుడు పవిష్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, అనికా సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, సతీష్, వెంకటేష్ మేనన్, అన్బుదాసన్, రబియా ఖటూన్, రమ్య రంగనాథన్ నటించారు. అతిథి పాత్రల్లో ధనుష్, ప్రియాంక మోహన్ కనిపించనున్నారు. వండర్‌బార్ ఫిలిమ్స్ పతాకంపై నిర్మించారు. ఇటీవల ఈ సినిమా ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయగా మంచి స్పందన వచ్చింది. ఫిబ్రవరి 7 న విడుదలయ్యే ఈ చిత్రాన్ని రెడ్ జెయింట్ మూవీస్ సంస్థ విడుదల చేయనుంది. అలాగే, ధనుష్ దర్శకత్వం వహించే నాలుగో చిత్రానికి కూడా 'ఇడ్లీ కడై' అనే పేరు ఖరారు చేసిన విషయం తెల్సిందే.

ప్రదీప్ హీరోగా కొత్త చిత్రం



ప్రదీప్ రంగనాథన్ నటించే కొత్త చిత్రం నగరంలో తాజాగా ప్రారంభమైంది. ప్రస్తుతం ఆయన 'ఎల్ఐకే', 'డ్రాగన్' చిత్రాల్లో నటిస్తుండగా ఇవి నిర్మాణ దశలో ఉన్నాయి. వీటిలో 'డ్రాగన్' మూవీ చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. ఈ రెండు సినిమాలను పూర్తి చేశాక ఈ కొత్త చిత్రంలో నటించనున్నారు. తెలుగు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే ఈ మూవీ పూజా కార్యక్రమం నగరంలో జరిగింది. ఈ మూవీ ద్వారా సుధా కొంగరా వద్ద అసిస్టెంట్‌గా పనిచేసిన కీర్తీశ్వరన్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. హీరోయిన్‌గా మమితా బైజు నటిస్తుండగా, సాయి అభియంకర్ స్వరాలు సమకూర్చనున్నారు. నిజానికి అజిత్ నటించే 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రానికి ముందుగానే ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లాలని నిర్మాణ సంస్థ భావించింది. కానీ, అజిత్ అగ్రహీరో కావడంతో ఆ సినిమా నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రదీప్ రంగనాథన్ నటించే ప్రాజెక్టు పట్టాలెక్కించాలని నిర్మాతలు ఓ నిర్ణయానికి వచ్చారు. కాగా, ఇది తమిళంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించే రెండో సినిమా కావడం గమనార్హం.

క్రైమ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్‌గా 'అరివాన్'


'అరివాన్'లో ఓ దృశ్యం

ఆనంత్ నాగ్, జనని, బాయిస్ రాజన్, బిర్లా బోస్, గౌరి శంకర్, సత్యరాజ్ తదితరులు నటించిన కొత్త చిత్రం 'అరివాన్'. ఎండీ పిక్చర్స్ పతాకంపై దురై మహాదేవన్ నిర్మించిన ఈ చిత్రానికి అరుణ్ ప్రసాద్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా గురించి దర్శకుడు స్పందిస్తూ, 'ఇది ఇన్విస్టిగేషన్ క్రైమ్ స్టోరీ. ఒక నిజాయితీపరుడైన పోలీస్ అధికారిని ఎన్‌కౌంటర్ కారణంగా మరో ప్రాంతానికి బదిలీ చేస్తారు. ఆ తర్వాత అక్కడ వరుసగా నాలుగు హత్యలు జరుగుతాయి. ఆ హత్యల వెనుక ఏం జరిగింది? ఎవరు కారణం? అనే విషయాలను నిగ్గు తేల్చడమే ఈ చిత్ర కథ. పోస్ట్ ప్రొడక్షన్ నిర్మాణ పనులను జరుపుకుంటుంది. ఈ పనులన్నీ పూర్తి చేసి ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలను వెల్లడిస్తాం' అని పేర్కొన్నారు.



వామ్మో..!

తిరుమల శ్రీవారిసేవసదన్ వెనుకభాగంలోని గార్డెన్‌లో శుక్రవారం ఈ భారీ నాగు పాము పట్టుబడింది. పామును గుర్తించిన గార్డెన్ సిబ్బంది పాములు పట్టే భాస్కర్‌నాయుడికి సమాచారం ఇచ్చారు. చాకచక్యంగా దీనిని పట్టుకున్న ఆయన, ఆ తర్వాత అడవిలో విడిచిపెట్టారు.

\- తిరుమల, ఆంధ్రజ్యోతి





అక్కగార్లకు కార్తీక పూజలు

తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులోని అక్కగార్లకు శుక్రవారం ఉదయం టీటీడీ రవాణా విభాగం ఆధ్వర్యంలో కార్తీకమాస పూజ జరిగింది. డ్రైవర్లు, స్థానికులు కలిసి అక్కదేవతల ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం టీటీడీ రవాణా విభాగం అధికారులు, సిబ్బంది సారె సమర్పించారు. కనుమరోడ్లలో భక్తులు సురక్షితంగా ప్రయాణాలు సాగించేలా అనుగ్రహించాలని అక్కదేవతలను ప్రార్థించారు. టీటీడీ లా ఆఫీసర్ వరప్రసాద్‌రావు, డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, ఆశాజ్యోతి పాల్గొన్నారు. - తిరుమల, ఆంధ్రజ్యోతి

తిరుమలలో రేపు కార్తీకదీపోత్సవం

పౌర్ణమిగరుడసేవ రద్దు

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 15న కార్తీక పౌర్ణమి నాడు దీపోత్సవం జరుగుతుంది. శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తర్వాత నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలోని శ్రీవారికి హారతి ఇస్తారు. ఈ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి, వకుళమాత, బంగారుబావి, కల్యాణమండపం, సభ అర, తాళ్ళాపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగనరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళ అర, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, క్షేత్రపాలకుల సన్నిధి, తిరుమలరాయమండపం, పూలబావి, రంగనాయక మండపం, మహద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామిఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను వెలిగిస్తారు. ఈసందర్భంగా సహస్ర దీపాలంకారసేవను, పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది.

\- తిరుమల, ఆంధ్రజ్యోతి



దర్శనానికి 15 గంటలు

తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనానికి 15 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 17 కంపార్టు మెంట్లలో సర్వదర్శన భక్తులూ, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులూ వేచి ఉన్నారు.

బుధవారం నాటి హుండీ ఆదాయం: రూ.3.85 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 61,178

తలనీలాలు సమర్పించినవారు: 22,464



చదువులమ్మ కన్నుమూత

పద్మావతి కాలేజీ రూపశిల్పి రాజేశ్వరీమూర్తి మృతి

104వ పుట్టిన రోజు జరుపుకున్న మూడు రోజులకే న్యూయార్క్‌లో ఆఖరిశ్వాస

తిరుపతి, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని పద్మావతి మహిళా కళాశాల రూపశిల్పి రాజేశ్వరీ మూర్తి శుక్రవారం కన్నుమూశారు. ఈనెల 10న న్యూయార్క్‌లోని తన ఇంట్లో 104వ పుట్టినరోజును జరుపుకున్న ఆమె రెండు రోజుల కిందట అస్వస్థతకు గురయ్యారు. అక్కడి ఆసుపత్రిలో భారత కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు కన్నుమూశారు. ఆంధ్రప్రదేశ్‌లో తొలి మహిళా కళాశాల రూపశిల్పిగా ఆమె కృషి ఎనలేనిది. టీటీడీ ఆధ్వర్యంలో 1952లో పద్మావతీ మహిళాకళాశాల ప్రారంభం అయింది. 1954లో కళాశాల ప్రిన్సిపాల్‌గా కాకినాడకు చెందిన రాజేశ్వరీ మూర్తి నియమితులయ్యారు. 22 ఏళ్ల పాటు ఈ బాధ్యతల్లో ఉన్న ఆమె అందించిన సేవలు అనన్యసామాన్యమైనవి. కళాశాల భవనాల నిర్మాణం మొదలు, లైబ్రరీ, లేబరేటరీ, హాస్టళ్ల దాకా ప్రతిదీ ఆమె కనుసన్నల్లో ఏర్పాటయ్యాయి. పద్మావతి కాలేజీలో చదువుకున్న వందలాది మంది విద్యార్థులు వివిధరంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్నారంటే దాని వెనుక ఈమె కృషే కనిపిస్తుంది.



అమెరికాలో 104వ పుట్టిన రోజు వేడుకల్లో రాజేశ్వరీమూర్తి

ఆఖరి కోరిక తీరకుండానే..

రాజేశ్వరీమూర్తి మృతితో ఆమె శిష్యులు కన్నీటితో ఆమె జ్ఞాపకాలు తలపోసుకుంటున్నారు. "పద్మావతి కాలేజి అంటే రాజేశ్వరీమూర్తికి ప్రాణం. అమెరికాలో ఉన్నా ఆమె పద్మావతి కాలేజీనే కలవరించేవారు. ఇక్కడి విశేషాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. ఒక్కసారి అక్కడికి రావాలని ఉంది అని ఇటీవలే నాతో చెప్పారు. అది ఆమె ఆఖరి కోరిక. తీరకుండానే వెళ్లిపోయారు' అని ఆమె శిష్యురాలు ప్రేమావతి గుర్తు చేసుకున్నారు.

గొప్ప విద్యావేత్త : ఆడవాళ్లకు చదువులెందుకు అనే రోజుల్లో కాకినాడకు చెందిన రాజేశ్వరీమూర్తి పీయూసీ చేశారు. ఆ తర్వాత చదువు సాగలేదు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ప్రొఫెసర్‌గా చేస్తున్న మూర్తితో పెళ్ళయ్యాక, ఆయన ప్రోత్సాహంతో చదువు కొనసాగించారు. బీఎస్సీ ఆనర్స్ చేసి అదే కాలేజీలో గణిత బోధకురాలిగా చేరారు. అప్పటి టీటీడీ ఛైర్మన్‌చెలికాని అన్నారావు ఆహ్వానం మేరకు ఆమె పద్మావతీ కాలేజి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1976 దాకా పద్మావతిలోనే పనిచేశారు. వీరికి పిల్లలు లేరు. భర్త చనిపోయాక అమెరికాకు వెళ్లారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ డాక్టొరల్ చేశారు. 'కమ్యూనిటీ కాలేజీస్ ఆఫ్ ఇండియా' అనే అంశంపై పరిశోధన చేశారు. అమెరికాలోని యునైటెడ్ నేషన్స్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కేంద్రంలో రిజిస్ట్రార్‌గా రిటైరయ్యారు. అమెరికా పౌరులకు మాత్రమే ఇచ్చే బెస్ట్ అడ్మినిస్ట్రేటర్ అవార్డును ఆమె అందుకున్నారు.

జలపాతాల సవ్వడి




తిరుమల కొండల్లో ..

రెండురోజులుగా కురిసిన వానలకు తిరుమల కొండల్లోంచి జాలువారుతున్న నీటి ధారలు.. భక్తులకు కనువిందుగా మారాయి. మొదటి ఘాట్ రోడ్డులో తిరుమల నుంచి తిరుపతికి ప్రయాణించేవారికి ఇవి కనిపిస్తాయి. అవ్వాచారికోన లోయ వెంబడి ఉన్న కొండలపై నుంచి జాలువారుతున్న నీటి ధారల్లో కాలినడక భక్తులు తడిచి ఆనందిస్తున్నారు. వాహనాల్లో ప్రయాణించేవారు ఈ అందాలను చూసి ముగ్ధులవుతున్నారు. తిరుపతి సమీపించే సమయంలో మాల్వాడిగుండం హోరు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. జలపాత తుంపర్లు వానలా ప్రయాణీకులను తడుపుతున్నాయి. అలిపిరి దాటి దిగాక కపిలతీర్థం స్వాగతం పలుకుతోంది.

\- తిరుమల, ఆంధ్రజ్యోతి







వెయ్యిలింగాలకోనలో..

శ్రీకాళహస్తిలో పలుచోట్ల జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. వేడాంలోని వెయ్యిలింగాలకోన వద్ద కైలాసపర్వతాల నుంచి గంగమ్మ ఉధృతంగా కిందకు దూకుతూ చూపరులను అబ్బుర పరుస్తోంది. చిన్నమిట్టకండ్రిగ భైరవకోనలో కొండలనుంచి జలం కిందకు దూకుతోంది. కోనపై కొండల నుంచి గంగాజలం శివలింగాన్ని అభిషేకిస్తున్న దృశ్యాలను భక్తులు ఆసక్తికరంగా వీక్షిస్తున్నారు. శ్రీకాళహస్తి శివార్లలోని రాజీవ్‌నగర్ వద్ద హరహర తీర్థం జలపాతం వద్ద యువత స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు.

\- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి





వెయ్యిలింగాలకోన - రాజీవ్‌నగర్ వద్ద హరహర తీర్థం

డెల్టాలో పంటలకు నష్టపరిహారం ప్రకటించాలి



● మాజీ సీఎం ఎడప్పాడి డిమాండ్

ప్యారీస్, డిసెంబర్ 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు డెల్టా జిల్లాల్లో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ప్రకటించాలని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ గత మూడు రోజులుగా బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు డెల్టా జిల్లాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నీట మునిగిందని, బాధిత రైతులను ఆదుకునేలా నష్టపరిహారం ప్రకటించాలని ఈపీఎస్ డిమాండ్ చేశారు.

చర్చిలు, మసీదులు, దర్గాల మరమ్మతులకు రూ.3.65 కోట్లు

● మతపెద్దలకు అందించిన సీఎం స్టాలిన్



సచివాలయంలో క్రైస్తవ మతాధిపతులకు చెక్కులు అందజేస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సుప్రసిద్ధ చర్చిలు, మసీదులు, దర్గాల మరమ్మతుకు రూ.3.65 కోట్ల మేరకు నిధులు అందజేయనున్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఆ మేరకు శుక్రవారం ఉదయం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో క్రైస్తవ మతాధిపతులు, ముస్లిం మతపెద్దలకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మంత్రి ఎస్‌ఎం నాజర్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, ఎంపీ కె.నవాజ్‌ఖనీ, ఎమ్మెల్యే ఇనికో ఇరుదయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి అగ్ని ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.3లక్షలు

● సీఎం స్టాలిన్

దిండుగల్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గురువారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో మరణించిన ఆరుగురి కుటుంబాలకు తలా రూ.3లక్షల ఆర్థికసాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. ఆస్పత్రిలో హఠాత్తుగా సంభవించిన అగ్ని ప్రమాదంలో మణిమురుగన్ (30), మారియమ్మాళ్ (50), సురుళి (50), సుబ్బులక్ష్మి (45), రాజశేఖర్ (36), గోపి (6) అనే వారు మృతిచెందినట్లు తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతి చెందానని ఆయన పేర్కొన్నారు. వారి కుటుంబీకులకు తలా రూ.3లక్షలు, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారికి తలా రూ.లక్ష, స్వల్పగాయాలతో చికిత్స పొందుతున్నవారికి తలా రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందించనున్నట్లు సీఎం తెలిపారు.

ఆ బడిలో ఒకే ఒక్కడు!

» మరో పాఠశాలలో ముగ్గురే విద్యార్థులు

» విశాఖ జిల్లాలోని ఏకోపాధ్యాయ బడుల దుస్థితి



మరుబాయి పాఠశాలలో నలుగురు విద్యార్థులు



మరడ దాసరిపేట పాఠశాలలో ఒకే విద్యార్థి

పెదగంట్యాడ, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): అదో ప్రభుత్వ పాఠశాల.. విద్యార్థులు ఎంతమంది అనుకుంటున్నారు?.. ఒకే ఒక్కడు!! మరో పాఠశాలలో కేవలం నలుగురు విద్యార్థులే!. ఇదీ విశాఖపట్నం జిల్లా పెదగంట్యాడ మండలం మరడ దాసరిపేట, మరుబాయి గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లోని పరిస్థితి. మరడ దాసరిపేట పాఠశాలలో అన్ని వసతులూ ఉన్నాయి. అయితే ఇక్కడ నాలుగో తరగతి చదువుతున్న ఒకే ఒక విద్యార్థి ఉన్నాడు. అలాగే మురుబాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు తరగతులకు కేవలం ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఇంకో చిన్నారిని వారం రోజులుగా అనధికారికంగా పాఠశాలకు వస్తోంది. ఆ చిన్నారితో కలుపుకొన్నా ఇక్కడ చదివేది నలుగురే!. ఈ రెండూ ఏకోపాధ్యాయ పాఠశాలలు. ఒకవేళ ఉపాధ్యాయులు రాకుంటే పాఠశాలకు సెలవే. దీంతో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేటు స్కూళ్లకు పంపుతున్నారు.

ఆసక్తి చూపని తల్లిదండ్రులు!

వాస్తవానికి మరడ దాసరిపేట, మరుబాయి గ్రామాల్లో 30 మందికి పైగా చిన్నారులు ఉంటారు. వీరిని స్థానికంగా ఉన్న పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు ఎంతగానో ప్రయత్నించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకుగాను గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. అయినప్పటికీ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ రెండు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా కృషి చేస్తామని పెదగంట్యాడ ఎంఈవో శ్రీనివాసరావు చెప్పారు.

కిరాయికి దిగి కిరాతకానికి ఒడిగట్టారు

» నేలకొండపల్లి దంపతుల హత్య కేసులో వీడిన మిస్టరీ

ఖమ్మం, డిసెంబరు13(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన దంపతులను వారింట్లో కిరాయికి ఉంటున్న వ్యక్తులే చంపేశారు. దంపతులు డబ్బున్నవారని తెలిసి.. పథకం ప్రకారం అద్దెకు దిగి.. ఇంట్లోకి చొరబడి ప్రాణాలు తీసి, దొరికనంత దోచుకొని ఉడాయించారు! ఈ మేరకు నేలకొండపల్లిలో 17 రోజుల క్రితం జరిగిన దంపతులు యర్రా వెంకటరమణ (62), కృష్ణకుమారి (60) దంపతుల హత్య వెనుక మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఆ వివరాలు.. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం మోగులూరుకు చెందిన షేక్ అబిద్ అలియాస్ అబిద్ అలీ, సోహైల్, ఆరిఫ్ అనే వ్యక్తి బైసెక్సువల్! 2011లో కంచికచర్లలో జరిగిన ఓ హత్య కేసులో 2014లో జీవితఖైదు శిక్ష పడింది. అప్పటి నుంచి రాజమండ్రి సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న అతడు ఈ ఏడాది పెరోల్ మీద బయటకొచ్చాడు. గడువు ముగిసినా జైలుకు వెళ్లకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ క్రమంలో కోదాడకు వెళ్లి పేరు మార్చుకున్నాడు. జల్సాలకు అలవాటుపడ్డ అబిద్.. నేలకొండపల్లిలోని బియ్యం వ్యాపారం చేసే యర్రా వెంకటరమణ(62) గురించి తెలుసుకున్నాడు. ఆయన డబ్బులు బాగా సంపాదించాడని, ఇంట్లో ఆయన, భార్య కృష్ణకుమారి(60) మాత్రమే ఉంటారని తెలుసుకున్నాడు. ఆ ఇంట్లో పలు పోర్షన్లు కిరాయికిస్తారని తెలుసుకున్న అబిద్.. నవంబరు రెండో వారంలో ఆ ఇంట్లో అద్దెకు దిగాడు. అదును చూసి.. తన స్నేహితులతో కలిసి ఓనర్‌ఇంట్లోకి చొరబడ్డాడు. కృష్ణకుమారి, వెంకటరమణలను హత్యచేసి..వారి శరీరంపైఉన్న, ఇంట్లోని బంగారం,డబ్బుతో పారిపోయాడని పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ సోదాలు

అమరావతి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల దుకాణాలు, గోదాముల్లో శుక్రవారం విజిలెన్స్, వ్యవసాయశాఖ అధికారులు ఆకస్మిక సోదాలు జరిపారు. అధిక ధరలతోపాటు, లైసెన్సు లేకుండా ఎరువులు విక్రయించడం, తక్కువ తూకం వంటి లోపాలను గుర్తించాయి. రైతులను ఇబ్బందిపెడితే చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ డైరెక్టర్ హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు.

విజయవాడ పశుసంవర్ధకశాఖ డివిజన్ ఏర్పాటు

అమరావతి, డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): విజయవాడలో కొత్తగా పశుసంవర్ధకశాఖ డివిజన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కంకిపాడు కేంద్రంగా ఉన్న పశుసంవర్ధకశాఖ డివిజన్‌ను గన్నవరానికి మార్చింది. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ, నందిగామ, కృష్ణా జిల్లాలో మచిలీపట్నం, గన్నవరం, గుడ్లవల్లేరులో డివిజన్లు ఏర్పాటయ్యాయి.

రేపు కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ రాక

తిరుపతి(కలెక్టరేట్), డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): కేంద్ర చేనేత, జౌళి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం జిల్లాకు విచ్చేస్తున్నారు. ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో బయలుదేరి తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. 10 గంటలకు ఆర్‌సీపురం మండలం రామాపురం వద్ద ఉన్న సిద్ధేశ్వర బ్రహ్మరుషి ఆశ్రమాన్ని సందర్శిస్తారు. అక్కడి నుంచి పద్మావతి అతిథిగృహానికి వచ్చి విశ్రాంతి తీసుకుంటారు. 3 గంటలకు చేనేత శాఖ రీజనల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం స్థానిక కార్యక్రమాల్లో పాల్గొని రాత్రికి పద్మావతి అతిథిగృహానికి చేరుకుంటారు. సోమవారం వేకువజామున 3 గంటలకు సిద్ధేశ్వర బ్రహ్మరుషి ఆశ్రమం చేరుకుని అక్కడి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 7 గంటలకు తిరుపతి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరుతారు.

బీఎన్‌కండ్రిగలో 169.8మి.మీ వర్షపాతం

తిరుపతి(కలెక్టరేట్), డిసెంబరు 13(ఆంధ్రజ్యోతి): తిరుపతిజిల్లాలో శుక్రవారం ఉదయం వరకు నమోదు వర్షపాతం వివరాలను వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. బీఎన్ కండ్రిగ 169.2మి.మీ. కేవీబీపురం 167.6, వడమాలపేట 144.2 సూళ్ళూరుపేట 143, డక్కిలి 136.8, వరదయ్యపాళెం 122.4, బాలయపల్లి 119.8, తడ 115.6, పుత్తూరు 114.8, నారాయణవనం 109.2మి.మీ. వర్షపాతం నమోదు అయింది.

స్విమ్స్‌కు రూ. 10,00,100 విరాళం

తిరుపతి(వైద్యం), డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): స్విమ్స్‌లో పేద రోగులకు వైద్య సేవలు అందిస్తున్న శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్ కె.వెంకటేశ్వరరావు రూ.10,00,100 విరాళం అందించారు. స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్‌ను శుక్రవారం ఆయన ఛాంబర్‌లో కలిసి ఈ మేరకు చెక్కును అందజేశారు. దాతలకు స్విమ్స్ యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

దక్షిణాది జిల్లాల్లో దంచికొట్టిన వానలు

చెన్నై, డిసెంబరు 13 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రంలో సముద్రతీర జిల్లాల్లో రెండు రోజులపాటు కురిసిన కుండపోత వర్షాలకు జనజీవనం స్తంభించింది. గురువారం రాత్రి దక్షిణాది జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. తిరునల్వేలి జిల్లా ఊత్తు అనే ప్రాంతం వద్ద 54 సెం.మీ.ల వర్షపాతం నమోదైంది. తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి జిల్లాల్లో భారీగా కురిసిన వర్షాలకు జలాశయాలన్నీ జలకళ సంతరించుకున్నాయి. ఆ జలాశయాలకు వచ్చే నీటి పరిమాణం అత్యధికంగా ఉండటంతో అదనపు జలాలను విడుదల చేస్తున్నారు. తామ్రభరణి నది నిండి పొంగి ప్రవహిస్తోంది.. ఆ నది పరీవాహక ప్రాంతాల్లో వరద హెచ్చరిక చేశారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు డెల్టా జిల్లాల్లో 40 ఇళ్లు ధ్వంసమయ్యాయి. బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం మన్నార్ జలసంధి వద్ద తీరం దాటి బలహీనపడటంతో పుదుచ్చేరి, విల్లుపురం, కృష్ణగిరి తదితర ప్రాంతాల్లో 50 సెం.మీ మేర వర్షాలు కురిశాయి.

తంజావూరు, తిరువారూరులో...

ఈశాన్యరుతుపవనాలు తీవ్రరూపం దాల్చటం, బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తంజావూరు, నాగపట్టినం, తిరువారూరు, మైలాడుదురై, కారైక్కాల్ జిల్లాల్లో గురువారం సాయంత్రం నుండి శుక్రవారం అర్ధరాత్రి వరకూ భారీ వర్షాలు కురిశాయి. దీంతో ఆ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాలు, జనావాసాలు జలమయమయ్యాయి. ఈ వర్షానికి కుంభకోణం ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర 50 యేళ్లనాటి వృక్షం కూకటి వేళ్లతో కూలింది. ఇదే విధంగా



తామ్రభరణి వరదలో మునిగిన ఆలయం

దిండుగల్ జిల్లా అంతటా గురువారం రాత్రి కుండపోతగా వర్షాలు కురిశాయి. దీంతో ఆ జిల్లాలోని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. శుక్రవారం వేకువజామున కూడా జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.

తేని జిల్లాల్లో...

ఇదే విధంగా తేని జిల్లాలో పలు ప్రాంతాల్లో శుక్రవారం వేకువజాము నుండి కురిసిన భారీ వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి. పంటలు నీట మునిగాయి. కుముళి లోయర్ క్యాంప్ ఘాట్‌రోడ్డు రెండు చోట్ల భారీ వృక్షాలు కూలిపడటంతో ఆ మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇదే విధంగా బోడినాయకనూరు, కురాంగని, కొట్టకుడి, టాప్‌స్టేషన్ పొట్టిమేడు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురిశాయి. దీంతో పొట్టిమేడు వద్ద ఘాట్‌రోడ్డులో పెద్ద పెద్ద బండరాళ్లు జారి పడ్డాయి. దీంతో కేరళకు వాహనాల రాకపోకలు స్తంభించాయి.



దిండుగల్‌లో జలదిగ్బంధంలో జననివాస ప్రాంతాలు





తేని జిల్లా కుముళి లోయర్ కేంప్‌రోడ్డులో కూలిపడిన చెట్టు - తేని జిల్లా పొట్టిమేడు ఘాట్‌రోడ్డుపై పడిన బండరాళ్లు